ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.10.2024 మధ్యాహ్నం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. డీఎస్సీ పరీక్షలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు హైదరాబాద్ లో నియామక పత్రాలు అందజేస్తారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.
2. నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న SLBC, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.
3. రాష్ట్రంలో ఇటీవల భారీ వర్షాలు , వరదలకు నష్టపోయిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అవసరమైన సుమారు 11 వేల కోట్ల రూపాయాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు.
4. హైదరాబాద్ క్రికెట్ సంఘంలో జరిగిన ఆర్థిక అవకతవకల కేసులో ఆ సంఘం మాజీ అధ్యక్షుడు , మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ ఈ రోజు ఈడీ విచారణకు హాజరయ్యారు.

**డీఎస్సీ**

డీఎస్సీ 2024 పరీక్షలో ఉద్యోగాలకు ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు హైదరాబాద్ లో జరిగే ఒక కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేస్తారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో 11 వేల పైచిలుకు మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. రేపు ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు. ఇందుకోసం అధికారులు ఎల్బీ స్టేడియంలో వేదికను సిద్ధం

చేశారు. ఆయా జిల్లాల నుంచి ఎంపికైన అభ్యర్థులను తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

డెస్క్

<u>సిరిసిల్ల -కలెక్టర్</u>

డీఎస్సీ అభ్యర్థుల కు రేపు హైదరాబాద్ లో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 140 టీచర్ పోస్టులను డీఎస్సీ పరీక్షల ద్వారా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**<u>డీఎస్సీ-అభ్యర్థులు</u>**

ఆసిఫాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న 341 పోస్టులకి గాను 766 మంది ధృవపత్రాలను పరిశీలించిన అధికారులు డీఎస్సీ 2024 కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఈ సాయంత్రం డీఈఓ వెబ్ సైట్ లో ఉంచు తారు. ఎంపికైన వారికి రేపు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇ స్తారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులను హైదరాబాద్ తరలించడానికి జిల్లా అధికారులు ఏడు బస్సులను సిద్ధం చేశారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**<u>నల్లగొండ-కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి</u>**

నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న SLBC, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, భారత పత్తి సంస్థ ద్వారా సాధ్యమైనంత త్వరగా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా మాల్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి

హాజరయ్యారు. రైతులకు సేవ చేసే అవకాశాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం పది నెలల్లోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, రేపు మరో 11 వేల మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందిస్తుందని తెలిపారు.

(పీటీసీ, నల్లగొండ)

**TELANGANA CM-INFRA PROJECTS**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు , వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పునరుద్ధరణ , మరమ్మతుల కోసం 11 వేల 713 కోట్ల రూపాయలకు పైగా నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. అమృత్ 2.0 కింద హైదరాబాద్ సమగ్ర మురుగునీటి మాస్టర్ ప్లాన్ (CSMP)ని చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్ట్ గా పరిగణించాలని కూడా కేంద్రాన్ని కోరారు. కేంద్రం , రాష్ట్రం మధ్య 50:50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్ ప్రాతిపదికన మెట్రోరైలు 2వ దశ ప్రాజెక్టును చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి , భారీ వర్షాల కారణంగా 37 మంది ప్రాణాలు కోల్పోయారని , లక్షకు పైగా పశువులు, మరణించాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి కేంద్ర గృహ, నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కూడా కలుసుకున్నారు.

ఎన్.ఎస్.డి

**<u>సీఎం - చేవెళ్ల ఎంపీ</u>**

రంగారెడ్డి జిల్లాలో జీవో నెంబర్ 111 పరిధిలో ఉన్న గ్రామాలను సుస్థిరమైన జోన్ గా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నిన్న ఢిల్లీలో జరిగిన కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘ

మొట్టమొదటి సమావేశంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి     పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం లోని పెండింగ్ సమస్యలపై చర్చించారు.

(పిటిసి, రంగారెడ్డి జిల్లా)

**సిద్దిపేట- మంత్రి పొన్నం ప్రభాకర్**

మహిళలకు ఆర్థిక స్వావలంబన లభించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను  ఏర్పాటు  చేసిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నిన్న రాత్రి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో శ్రీ భవాని స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన బహుజన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(సిద్దిపేట జిల్లా పీటీసి)

**నాగర్ కర్నూల్ -పొంగులేటి**

నిరుద్యోగులకు,  రైతులకు,  బడుగు బలహీన వర్గాలకు వ్యూహాత్మకంగా పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.   రైతు రుణమాఫీ కి అవసరమైన 31 వేల కోట్ల రూపాయలతో పాటు ఆదనంగా 500 కోట్లు ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు 18 వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీకి విడుదల చేసిందని, త్వరలోనే     13 వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీకి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. నిన్న సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు మంత్రి చేశారు. రానున్న రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి  4, 000 చొప్పున ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

(పీటీసీ, నాగర్ కర్నూల్)

**కొత్తగూడెం-ఎస్పీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని   నిషేదిత సిపిఐ  మావోయిస్టు ప్రభావిత గ్రామం బూరుగుపాడులో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని అన్నారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**అజారుద్దీస్-ఈడీ**

కాంగ్రెస్ నేత, హైదరాబాద్ క్రికెట్ సంఘం మాజీ అధ్యక్షుడు, మహమ్మద్ అజారుద్దీన్ ఎన్‌ఫోర్స్ మెంట్  డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హెచ్‌సీఏలో జరిగిన అవకతవకల వ్యవహారంలో ఇటీవల ఈడీ ఆయనకు నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు , అగ్నిమాపక  వాహనాలు,  ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి  20  కోట్ల రూపాయల మేర అవకతవకలు   జరిగినట్లు అజారుద్దీప్ పై ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో నేడు  హైదరాబాద్‌లోని ఈడీ  కార్యాలయంలో అజారుద్దీన్ విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై వచ్చినవి తప్పుడు ఆరోపణలని చెప్పారు.

(డెస్క్)

**మహిళా శక్తి పథకం**

మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించి మహిళా సంఘాలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా డిఆర్డిఓ రఘువరన్ అన్నారు. జగిత్యాల జిల్లాలో మహిళా శక్తి పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులు ఆకాశవాణితో మాట్లాడుతూ

(సిర్ప స్వప్న పిండి గిర్ని సౌండ్ బైట్)

(జగిత్యాల జిల్లా, పిటిసి)

<u>**నిర్మల్-కలెక్టర్**</u>

నిర్మల్  జిల్లా అభివృద్ధికి ప్రతీ ఒక్క అధికారి భాగస్వామ్యం చాలా కీలకమని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.    నిన్న రాత్రి కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ , ఇతర అధికారులతో వివిధ శాఖల  పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

(పిటిసి నిర్మల్ జిల్లా)

<u>**కామారెడ్డి-సమీక్ష**</u>

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్, నిన్న సంబంధిత అధికారులతో సమీక్షించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

<u>**సిరిసిల్ల-సద్దుల బతుకమ్మ**</u>

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు  అద్దం పట్టే సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆధ్యాత్మిక పట్టణమైన,  రాజన్న సిరిసిల్ల జిల్లా    వేములవాడ సిద్ధమైంది. రాష్ట్రంలో ఈ వేడుకలను తొమ్మిది రోజుల నిర్వహిస్తుండగా వేములవాడ పట్టణంలో మాత్రం ఏడు రోజుల్లో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పురపాలక సంఘం అధికారులు       భారీ ఏర్పాట్లు చేశారు. దీంతో వేములవాడలో బతుకమ్మ వేడుకల శోభ సంతరించుకుంది

(పిటిసి, రాజన్న సిరిసిల్ల )

<u>గల్ఫ్ కార్మికులు-ఆది శ్రీనివాస్</u>

గల్ఫ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే,   ఆది శ్రీనివాస్ అన్నారు. దుబాయ్ లో ఈటీసీఏ      ,  గల్ఫ్ తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు  ,  అబుదాబిలో టాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకలకు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు       .  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ   గల్ఫ్ దేశాల్లో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం       5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**<u>బతుకమ్మ-సీతక్క, సురేఖ</u>**

తెలంగాణ ఉద్యమాన్ని సంఘటిత శక్తిగా మార్చడంలో బతుకమ్మ వేడుకలు ప్రత్యేక పాత్ర పోషించాయని మంత్రులు కొండా సురేఖ   , సీతక్క అన్నారు.    ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఒక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో నిన్న రాత్రి నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో మంత్రులు పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

(మెదక్, పీటీసీ)

**మంచిర్యాల-కలెక్టర్**

మంచిర్యాల జిల్లాలో గిరిజన తెగల ప్రాంతాల అభివృద్ధిపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు అన్నారు. జిల్లాలోని గిరిజన తెగల ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి పనులు , సంక్షేమ పథకాల అమలు కొరకు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

(పీటీసీ, మంచిర్యాల)

**వేములవాడ-నవరాత్రులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవా లలో భాగంగా నిన్న రాత్రి స్వామివార్లు హంస వాహనంపై విహరించారు. నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు పట్టణంలోని ప్రధాన వీధిలో ఊరేగించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**వాతావరణం**

రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు , రేపు ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ఖమ్మం, వరంగల్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి , మెదక్, కామారెడ్డి తదితర జిల్లాలలో అకాడక్కడ ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు పసుపు హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)